

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 27 నవంబర్ 2025 పేజీలు 8





# క్రీడల్లో రాణిస్తే మంచి ఉద్యోగ అవకాశాలు

- క్రీడలు సంపూర్ణ వికాసానికి దోహదపడతాయి
- కోదాడలో పౌరసరఫరాల భారీ నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి
- సిఎస్ఏ విద్యాసంస్థల ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల ఆటల పోటీలు ప్రారంభం

**కోదాడ, మేజర్ న్యూస్:**
విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని రాష్ట్ర పౌరసరఫరాల,నీటిపారుదల శాఖ ల మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారంకోదాడలో సీసీ రెడ్డి విద్యా నిలయం స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిఎస్ ఏ సంస్థ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు సంపూర్ణ వికాసానికి దోహద పడతాయని అన్నారు. క్రమశిక్షణతో నాణ్యమైన విద్య ను అందించడంలో సిసిరెడ్డి విద్యా సంస్థ సఫలీకృతమైందన్నారు. విద్యారంగంలో సిసి రెడ్డి సంస్థకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. దేశవ్యాప్తంగా క్రిస్టియన్ మైనార్టీ పాం శాలలు విద్యారంగా అభివృద్ధికి కృషి చేస్తున్నాయి అన్నారు. ఈ ప్రాంత విద్యారంగానికి తన వంతు సహకారం ఎప్పుడు ఉంటుంది అన్నారు. కోదాడలో సిసిరెడ్డి విద్యా సంస్థ స్థాపనలో విలువైన స్థలాన్ని ఇచ్చిన నా మిత్రుడు చింతాచంద్రారెడ్డినీ గుర్తు చేసు కోవలసిన అవసరం ఉందని అన్నారు. అంతకుముందు కోదాడకు వచ్చిన మంత్రికి కాంగ్రెస్ నాయకులు సిసిఆర్ విద్యా సంస్థ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి డెలికేట్ నెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మాజీమున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, న్యాయవాది కొండల్‌రెడ్డి, బజ్జూరు వెంకటరెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, చింతలపాటి శ్రీనివాస్, కే ఎల్ ఎన్ ప్రసాద్, మందలపు శేషు,డేగ కొండయ్య, ముసుగు శ్రీనివాసరెడ్డి, అలుగుబెల్లి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి,మండల విద్యాధికారి తో పాటు సిసిఆర్ విద్యా సంస్థల సిస్టర్స్, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దు

## గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా,పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు .బుధవారం ఉదయాదీత్య భవన్లో గ్రామపంచాయతీ ఎన్నికల లో భాగంగా మొదటి విడత నామినేషన్లు స్వీకరించనున్న నల్గొండ, చండూరు డివిజన్లకు సంబంధించిన ఆర్వోలు,( స్టేజ్- వన్ ) ఏఆర్వోలు, ఎంపీడీవోలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదటి విడతన 14మండలాలలోని 117 క్లస్టర్లలో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, గ్రామపంచాయతీ ఎన్నికలను అధికారులందరూ సీరియస్ గా తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల (మిగతా వార్త 2వ పేజీలో)

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని బుధవారం పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు ఆదేశాలు, సూచలను జారీచెశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, పోలింగ్ దశ, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు టి-పోల్ వెబ్ సైట్ లో నవీకరించాలని తెలిపారు. టి-పోల్ వెబ్ సైట్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని అన్నారు.పోలింగ్ క్రేంద్రాల జాబితా,డిజిటల్ వివరాలను టి పోల్ లో నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రాలలో లైట్, పవర్, ర్యాంప్, ఫర్నిచర్, భద్రతను చూసుకోవాలని, 2 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో ఉన్న (మిగతా వార్త 2వ పేజీలో)

# పంచాయితీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి




**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వ కుండా,పారదర్శకంగా నిర్వహించాలని జిల్లాకలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు . బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మొదటి విడత నామి నేషన్లు స్వీకరించనున్న సూర్యాపేట డివిజన్ కు సంబంధించిన ఆర్వోలు,( స్టేజ్- వన్ ) ఏఆర్వోలు, ఎంపీ డీవోలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మొదటి విడతన 8 మండలాలలోని 159 గ్రామపంచాయతీలు, 1442 వార్డు లకు 44 నామినేషన్ కేంద్రాల ద్వారా నామినేషన్లు స్వీక రించడం జరుగుతుందని, గ్రామపంచాయతీ ఎన్నికలను అధికారులందరూ సీరియస్ గా తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నామినేషన్ల స్వీక రణ సందర్భంగా (మిగతా వార్త 2వ పేజీలో)

# ఎన్నికల నియామవళి పటిష్టంగా అమలు చేస్తాం

## జిల్లా ఎస్పీ నరసింహ




**సూర్యాపేట క్రైం, మేజర్ న్యూస్:** సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్‌వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ఎన్ని కల సంఘం నియమ నిబంధనల మేరకు సూర్యాపేట జిల్లాలో ఎన్ని కల ప్రవర్తన నియమావళి ని (ఎన్నికల కోడ్) పటిష్టంగా అమలు చేస్తామని బుధవారం సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నిక నియ మావళి అమలులో ఉన్నందున శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలిగించ వద్దని కోరారు. అనుమా

(మిగతా వార్త 2వ పేజీలో)

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు మండల కేంద్రాలో ఉండాలని, ఒట్ల లెక్కంపు కొరకు స్ట్రాంగ్ రూంలను 3 రోజుల ముందుగా సిద్ధం చేసుకోని ఏర్పాట్లను పర్యవేక్షించుకోవాలని సూచించారు.నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని. పంచాయతీ ఎన్నికలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు.జిల్లాలో ఉన్న ప్రింటర్లు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయకుండా సెక్షన్ 216 టిపిఆర్ చట్టం కఠినంగా ఆమలు చేయాలని ఆదేశించారు.ఎన్నికల ప్రచారం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమిషనర్ సూచించారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి, ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎంసి.ఎంసి కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎంసి.ఎంసి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపద్యంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పని



సరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు ఎం.సి.సి అమలులో నిర్వహించే తనిఖీల లో నగదు,బంగారం,ఇతర పరికరాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలని, సీజ్ చేసిన పరికరాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించేందుకు ఏ అధికారి ముందు హాజరు కావాలని వివరాలు ఆ రసీదు లో ఉండాలని అన్నారు.ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ ఎలక్షన్ కమీషనర్ కు వివరిస్తూ మొదటి దశ ఎన్నికల నిర్వహణ సాఫీగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు పునచరణ శిక్షణ ఇవ్వడం జరిగింద న్నారు. నామినేషన్ ప్రక్రియకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఎఫ్ఎస్.టి, ఎస్.ఎస్.టి బృందాలను నియమించడం జరిగిందని , మొదటి విడత నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పూర్తి సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు నోడల్ ఆఫీసర్ లు,ఎంపీడీఓ లు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పంచాయతీ అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు ,ఎస్ పి లు, పంచాయతీ అధికారులతో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో గ్రామపంచాయతీ ఎన్నికలపై సమీక్షించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గ్రామ పం చాయతీ ఎన్నికలను పురస్కరించుకొని నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు, పిఓ,ఏపిఓ లకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. అదే విధంగా అన్ని రకాల కమిటీలను చైతన్యం చేయాలని, అవసరమైన బందోబస్తు ప్రణాళిక, సమస్యాత్మక , అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎన్నికల సంఘానికి నివేదిక పంపించాలన్నారు. నోడల్ అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, ఈనెల 27 నుండి స్వీకరించనున్న మొదటి విడత నామినేషన్ల సందర్భంగా ఆర్ ఓ ల తో తక్షణమే టెలికాన్ఫరెన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. అంతకుముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుమిదిని జిల్లా కలెక్టర్ల తో మాట్లాడుతూ మొదటి విడత నామినేషన్లకు తీసుకున్న చర్యలు ,బందోబస్తు, రిసెప్షన్ కేంద్రాల వివరాలను అప్లోడ్ చేయటం, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, వివిధ రకాల కమిటీల ఏర్పాటు వంటి అంశాలపై సూచనలు చేశారు. ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, అడిషనల్ ఎస్పీ రమేష్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ,ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## రైతులకు ఐదు రూపాయలకే ఆరోగ్యకరమైన భోజనం..

**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** రైతులకు ఐదు రూపాయలకే వ్యవసాయ మార్కెట్ లో ఆరోగ్యకరమైన నాణ్యమైన పోషక విలువలున్న భోజనాన్ని అందజేస్తున్నామని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో నిత్యం రైతులు వస్తున్నారని వారు మధ్యాహ్నం భోజనం చేయడం ఇబ్బందికరంగా ఉండడంతో ఆ విషయము గ్రహించి మార్కెట్లో 5 రూపాయల భోజనాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేటణారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా మార్కెట్లో రైతులను అడిగినప్పుడు భోజనానికి ఇబ్బంది అవుతుందని పలువురు తెలియజేశారని అందుకే మార్కెట్లో ఐదు రూపాయల భోజనం పథకాన్ని ప్రారంభించినట్లు ఆయన చెప్పారు.సూర్యాపేట జిల్లా మంత్రి పౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఈ పథకం ప్రారంభించినట్లు పథకానికి సహకరిస్తున్న హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలియజేశారు. సూర్యాపేట మార్కెట్ 2014 వరకు పట్టణం మధ్యలో ఉండటంతో అప్పటి శాసనసభ్యులు దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూర్యాపేట పట్టణానికి ఊరు బయట 33 ఎకరాల విశాలమైన స్థలంలో మార్కెట్ యార్డ్ను అన్ని వసతులతో నిర్మాణం చేశారని ,2014లో సూర్యాపేట పాత మార్కెట్ నుంచి కొత్త మార్కెట్ కు తరలించారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వమని, రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మార్కెట్లో మద్దతు ధర గత వారం రోజుల నుంచి 3 వేల రూపాయల కంటే ఎక్కువగా రావటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, మార్కెట్ కమిటీ సెక్రటరీ ఫజియుద్దిన్, డైరెక్టర్లు ఉప్పల సత్యనారాయణ, మాడుగుల నవీన్, పచ్చిపాల వెంకన్న, కరీం,నరసింహ చారి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, మార్కెట్ సహాయ కార్యదర్శి వెంకటరెడ్డి, కాశిం, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోనాల రవీందర్, కార్యదర్శి కొత్త ఆంజనేయులు, విద్యాసాగర్, రవికుమార్, చల్ల సత్యనారాయణ, జానకిరాంరెడ్డి, ముప్పారపు నాగేశ్వరరావు, దేవరశెట్టి రవి, చల్ల వెంకన్న, సందీప్, ఉపేందర్, కోల పద్మ, హైమావతి, లింగరాజు, రైతులు చింతమల్ల సంధ్య, లింగయ్య పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కుంభం

**భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:**

భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని రామలింగంపల్లి గ్రామానికి చెందిన మైల్ల మమత కుటుంబ సభ్యులకు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం రూ.250000 ల ఎల్ఓసి చెక్కును బుధవారము భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బంటు గణేష్ ,మండల సహాయ కార్యదర్శి మండల వెంకటేయ్య ,మండల నర్సింహా ,మండల దుర్గ ప్రసాద్, మేకల బుమ్మి, మైల్ల శివ ,గొరిగే విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దుం

(మొదటి పేజీ తరువాయి)

కమిషన్ ఆదేశాల మేరకు నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పాటించాల్సిన అన్ని నియమాలను తూ.చా తప్పకుండా పాటించాలని, సమయపాలన పాటించాలని, నామినేషన్ల కేంద్రం వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తగినన్ని నామినేషన్ ఫారాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎన్నికల నియమ, నిబంధనలను తూ.చా తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎంపీడివోలు ఎన్నికలప్రవర్తనా నియామావళిని ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు, డి పి ఓ వెంకయ్య, నల్గొండ , చండూరు ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, శ్రీదేవి, హాజరయ్యారు.

## పంచాయితీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

పాటించాల్సిన అన్ని నియమాలను తూ.చా తప్పకుండా పాటించాలని, సమయపాలన పాటించాలన్నారు. నామినేషన్ల కేంద్రం వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తగినన్ని నామినేషన్ ఫారాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎన్నికల నియమ, నిబంధనలను తూ.చా తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎంపీ డి వో లు ఎన్నికల ప్రవర్తనా నియామావళిని ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. సమావేశం లో అదనపు కలెక్టర్ కే సీతా రామారావు, డిపిఓ యాదగిరి, డిఆర్డిఏ పిడి వి అప్పారావు పాల్గొన్నారు.

## ఎన్నికల నియామవళి పటిష్టంగా అమలు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

నాస్పద కా ర్యకలాపాలపై పోలీసు నిఘా ఉం టుందని తెలిపారు. మద్యం అమ్మకాలపై నిఘా ఉంచామని, రహ దారుల వెంట హెూటల్స్ దాబాల్లో మద్యం అమ్మవద్దు అన్నా రు. జిల్లాలోకి అక్రమ మద్యం ఇతర వస్తువులు రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి నిఘా పెడుతున్నామ న్నా రు. రౌండ్ ది క్లాక్ పె ట్రోలింగ్ కొనసాగుతుందని ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలా పాలు గమ నిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని డయల్ 100 కు, పోలీస్ కంట్రోల్ రూం 8712686057 , సోషల్ బ్రాంచ్ కంట్రోల్ రూం 8712686026 కు సమాచా రం ఇవ్వాలన్నారు. ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు హ క్కును సద్వినియోగం చేసుకోవా లని, ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు జిల్లాల పోలీస్ అధికారులు ఇతర అధికా రులతో సమాచారాన్ని సేకరిస్తు న్నామని తెలిపారు. నిషేదిత వస్తువులు అక్రమ మద్యం, నాటు సారా, డబ్బు, దృవపత్రాలు లేని విలువైన ఆభరణాలు, వస్తువు లు అక్రమ రవాణా జరగకుండా ఉ మ్మరంగా తనిఖీలు నిర్వహిస్తామన్నారు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాల్లో ప్రత్యేకమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ఎన్నికలలో కేసుల్లో ఉన్న నేరస్థులను ముందస్తుగా బైండోవర్ చే యడం, సమస్యలు సృష్టించే ట్రబు ల్ మాంగర్స్ ను, రౌడీలను, కేడిల ను, సస్పెక్ట్ లను ముందస్తు బైండో వర్ చేస్తామని, జిల్లాలో ఉన్న ఆ యుధాలను ముందస్తుగా స్వాధీ నం చేసుకోవడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా ఉంచాం, తప్పుడు సమాచారం, రెచ్చగొట్టే విధంగా, అవమానపరిచే విధంగా రూమర్స్ సృష్టిం చడం లాంటివి సామాజిక మాధ్యమాల్లో ప్రచా రం చేస్తే సంభందిత వ్యక్తులు, వా ట్సప్ అడ్మిన్ లపై చట్టపరమైన చ ర్యలు తప్పవన్నారు. ఎన్ని కల ప్రచారంలో అశ్లీల, అసత్య, వి ద్వేషపూరిత వ్యాఖ్యలు చేయరా దన్నారు. నగదు, వ ద్యం, బహుమతులు పంపిణీ చేయడం చట్ట విరుద్ధమన్నారు. అనుమతి లేకుండా ర్యాలీలు, సభ లు నిర్వహించరాదని, సోషల్ మీడి యా ద్వారా అసత్య ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. ఎన్నికల సమ యంలో ఎ న్నికల కేసులు నమోదైతే భవిష్య త్తులో ఇబ్బందులు వస్తాయని హె చ్చరించారు.

## ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజం..



నూతనకల్,మేజర్ న్యూస్: ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమని ఎస్సై నాగరాజు అన్నారు.నూతనకల్పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ చిలుకూరుకు బదిలీ అయిన టి.జయ రాములును శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేస్తే తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అరవింద్,సిబ్బంది శ్రీను నాయక్, లక్ష్మీనారాయణ,సాయికుమార్, నవీన్ రెడ్డి,పవన్,మల్సూరు పాల్గొన్నారు.

# ప్రజలకు అండ రాజ్యాధికార పార్టీ..

## వట్టె జానయ్య యాదవ్




**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** ప్రజల కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుంది అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో రోడ్ల దుస్థితిని నిరసిస్తూ సూర్యాపేట కోర్టు చౌరస్తా నుండి కుడకుడ రోడ్డు వరకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.రాష్ట్ర వ్యాప్తంగా అస్తవ్యస్తంగా మారిన రహదారులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు ప్రజల గురించి పట్టించుకోలేదని తెలిపారు. రెండుసార్లు మంత్రి ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న జగదీశ్వర్ రెడ్డి ఎప్పుడు కూడా రోడ్ల గురించి పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న సూర్యాపేట రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైందని తెలిపారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ప్రజల్ని పట్టించుకునే ప్రభుత్వం రాదు అని కేవలం తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. నేను పాదయాత్ర చేసుకుంటూ వస్తున్న సందర్భంలో పలు వ్యాపారులు నాకు సంఘీభావం తెలిపారని అన్నారు. ఈ దుమ్ము దూళి వలన శ్వాసకోస వ్యాధులతో ప్రజలు బాధపడుతున్నారని,అండర్ డ్రైనేజీ పనుల కోసం రోడ్డు మధ్యలో గుంతలు తీసిన కాంట్రాక్టర్లు మట్టి పోయకుండా వదిలి వేయడం వల్ల ప్రజలు అందులో పడి కాళ్లు, చేతులు విరిగి ఇంటికే పరిమితమైన సందర్భాలు ఉన్నాయని ఇకనైనా ప్రభుత్వం రోడ్ల పరిస్థితిని పట్టించుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్ల సమస్యను పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, చాంద్ పాషా, మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్, కుంభం నాగరాజు, ఉప్పల మల్లయ్య, బొల్లె సైదులు, ఆవుల అంజయ్య, మధు, పల్స నగేష్, రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్ దంపతులు



**చింతపల్లి, మేజర్ న్యూస్:** దేవరకొండ నియోజకవర్గంలోని జరిగిన పలు వివాహ కార్యక్రమాల్లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్. బాలు నాయక్ వారి సతీ మణి జ్యోతి ప్రసన్న పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. చింతపల్లి మండల ముఖ్య నాయకులు , వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ చింతపల్లి మండలఅధ్యక్షులు పూల.యాదయ్య-ఐయిలమ్మ ముదిరాజ్ కుమార్తె మౌనిక-రాజేష్ ముధిరాజ్ ల వివాహం మాల్ (వెంకటేశ్వర నగర్) లోని ఎస్.వి.ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి తెలంగాణ ముదిరాజ్ మహాసభ నల్లగొండ జిల్లా అధ్యక్షులు వెలుగు రవి .ముదిరాజ్, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బుడిగ. వెంకటయ్య ముదిరాజ్, దేవరకొండ నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు మొక్తాల. శేఖర్ ముదిరాజ్, నసర్లపల్లి సొసైటీ అధ్యక్షులు కాటమోని. శ్రీశైలం ముదిరాజ్, నాంపల్లి మండల నాయకులు మేకల .నరసింహ ముధిరాజ్, మేకల. దేవేందర్ ముదిరాజ్, సతీష్ ముదిరాజ్, బట్టు.రాము ముదిరాజ్‌లతో పాటు పలువురు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## బాలికల కబడ్డీ జూనియర్, సీనియర్ సెలెక్షన్స్



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** మాసాయిపేట గ్రామంలో ఆదర్శ యువజన మండలి ఆధ్వర్యంలో బుధవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి బాలికల కబడ్డీ జూనియర్, సీనియర్ సెలెక్షన్స్ నిర్వహించడం జరిగింది. సెలెక్షన్ అయిన క్రీడాకారులు డిసెంబర్ లో జరిగే జూనియర్ , సీనియర్ బాలికల కబడ్డీ,రాష్ట్ర స్థాయి క్రీడలలో యాదాద్రి భువనగిరి జిల్లా తరుపున పాల్గొంటారు.ఈకార్యక్రమంలో అతిథి ధనుంజయి ,జిల్లా కబడ్డీ అధ్యక్షులు గొంగిడి మహేంద్రరెడ్డి ,హై స్కూల్ హెచ్ ఎం మల్లికార్జున్, జిల్లా కబడ్డీ అసోసియేషన్,అధ్యక్షులు పూల నాగయ్య,కోశాధికారి.గంధమల్ల.కుమార్,పిఈటీ లువిజయ్, సురేందర్,చంద్ర కుమార్, మనోహర్,రాము,శేఖర్,ఆదర్శ యువజన మండలి కార్యవర్గం, అధ్యక్షులు. కటకం.శ్రీనివాస్, కన్వీనర్ఇ రిటెపు.శ్రీనివాస్, పాండు, కుమార్, సురేష్, భాస్కర్,యాదగిరి,బాలసిద్ధులు,సైదులు,బోలు,మహేందర్,రాజు,ప్రవీణ్, మల్లేష్, అశోక్,బాబు,సభ్యులు,యువకులు,గ్రామప్రజలు అందరూ హాజరు అయినారు.

## ప్రతి పౌరుడు తమ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తుంచుకోవాలి



**మోత్కూర్, మేజర్ న్యూస్:** ప్రతి పౌరుడు తమ హక్కుల తో పాటు బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశానికి దిశా నిర్దేశంగా ఉందన్నారు.అంబేద్కర్ సూచించిన విధంగా సమసమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రాథమిక హక్కులు, విధులు,బావ ప్రకటన స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం వంటి ఎన్నోవరాలు రాజ్యాంగం ద్వారా కల్పించబడ్డాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, జిల్లానాయకులు డాక్టర్ గుర్రం లక్ష్మినర్సింహారెడ్డి, ఆవిశెట్టిఅవిలిమల్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, ఎస్ సి సెల్ నాయ కులు మెంట నాగేష్, కూరేళ్ల శ్రీరాములు, మార్కెట్ డైరెక్టర్ జగన్, ఎర్రబెల్లి నర్సయ్య, మందులసురేష్, శ్రీను, దుర్గయ్య,శ్రీను, నరేష్, సోమయ్య పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలు, సైబర్ మోసాలు,ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** పట్టణ పరిధి తంగడపల్లి జడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాలు, సైబర్ మోసాలు,ట్రాఫిక్ నియమాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో చౌటుప్పల్ సిఐ జి.మన్మథ కుమార్ మాట్లాడుతూ.. ప్రధానంగా విద్యార్థులకు సమాజంలో వృద్ధి చెందుతున్న ప్రమాదకర అంశాలపై అవగాహన కల్పించడంతోపాటు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు భాగంగా సైబర్ మోసాలు బాధితుల రక్షణ కోసం 1930 కు ఫిర్యాదు చేయడం ఆన్లైన్ బెట్టింగ్ మోసపూడితే యాప్ల ముప్పు రోడ్డు ప్రమాదాలు నివారణకు ట్రాఫిక్ నియమాల పాటింపు మాదకద్రవ్యాల వినియోగ నిరోధించాల్సిన అవసరం మహిళల భద్రత కోసం డయల్ 100,1091 సేవల వినియోగం అంశాలపై అవగాహన కల్పిస్తూ నవభారత నిర్మాణం విద్యాలయాల్లోని అవుతుంది దని ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులను కోరారు.కార్యక్రమంలో అధ్యాపక బృందం డి వెంకటేశ్వరరావు, అంతటి వెంకటేశం, కే సరళ,జే నీరజ,ఎ లింగయ్య , కే మహేశ్వరి, డి ప్రతిమ,డి యాదగిరి పద్మావతి, కిరణ్ కుమార్,యశోద, పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**నాగారం, మేజర్ న్యూస్:** నాగారం మండల పరిధిలోని పసునూరులో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో బుధవారం ఘనంగా రాజ్యాంగ దినోత్సవం జరుపుకున్నారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వేముల బాలరాజు మాట్లాడుతూ ప్రపంచ రాజ్యాంగాలలో భారత రాజ్యాంగం అతి దృఢమైనదని,ఈ రాజ్యాంగం రచించడంలో అంబేద్కర్ పాత్ర చాలా ముఖ్యమైనదని, అంబేద్కర్ భారతదేశ ప్రజలకు చేసిన సేవలు అమోఘమని,మహనీయుల జీవిత చరిత్రలు చదివి వారి యొక్క బాటలో నడవాలని విద్యార్థులను కోరారు.ఈ సందర్భంగా పాఠశాల సోషల్ ఫోరం ఉపాధ్యాయులు విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస మరియు క్విజ్ పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సోషల్ ఉపాధ్యాయులు రవి సాధన మహేష్ వెంకన్న ఉపాధ్యాయులు లింగరాజు సోమసుందర్ కృష్ణ నాగరాజు వీరన్న అశోక్ మహేష్ లింగయ్య ,లింగయ్య శ్రావణ్, రాధా విజయలక్ష్మి హసీనా వెంకటరమణ పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు అండగా మా ఊరి మహాలక్ష్మి



**అనంతగిరి మేజర్ న్యూస్:** కడుపులో ఉన్నది ఆడపిల్ల అని తెలియగానే భ్రూణహత్యలు పెళ్లికెదిగిన ఆడబిడ్డ భారమవుతుందని తల్లిదండ్రుల ఆవేదనల చెందుతున్న తరుణంలో ఆ ఊరంతా చందాలు వేసుకొని మా ఊరి మహాలక్ష్మి ఫౌండేషన్ ఏర్పాటుకు పునాది వేశాయి.మండలం గోంద్రి యలా గ్రామంలోని ఆడపిల్లలకు అండగా నిలిచేందుకు ఏడేళ్ల క్రితం మా ఊరి మహాలక్ష్మి ఫౌండేషన్ ఏర్పాటు చేశారు.గ్రామంలో జన్మించిన ప్రతీ ఆడ బిడ్డ పేరుమీద ఫౌండేషన్ తరపున నగదు సేకరించి తల్లిదండ్రుల సుకన్య సమృద్ధి యోజనలో ఫిక్స్డ్ డిపాజిట్ చేస్తున్నారు.దీనిలో భాగంగానే బుధవారం గ్రామానికి చెందిన ఆడబిడ్డ వద్దెబోయిన ఆయన్షిక తల్లిదండ్రులకు ఐసీడీఎస్ సూపర్వైజర్ రజిని చేతుల మీదుగా రూ.89,450 అందజేశారు. కార్యక్రమంలో మహాలక్ష్మి వాలంటీర్లు ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా చిరంజీవి



**నాగారం, మేజర్ న్యూస్:** నాగారం మండలం నూతన ఎస్సైగా ఎస్ చిరంజీవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ టు టౌన్ నుంచి బదిలీపై నాగారానికి వచ్చారు.గతంలో ఇక్కడ పని చేసిన ఎస్సై విఆర్ అటాచ్‌పై వెళ్లారు.ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎలాంటి అలర్లు సృష్టించకుండా ఉండాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా ఎన్నికల నియమావళి ఉల్లంఘన చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతల విషయంలో నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు.

# మణిహారంలా ఔటర్ రింగ్ రోడ్డు

**షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంతో ఆదాయం పెంచుకోవాలి**
**నిర్మాణంలో ఉన్న పనులు వేగవంతంగా పూర్తి చేయాలి**
**నాణ్యత నిర్మాణంలో రాజీకి రావద్దు**
**మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్‌:** హుజూర్ నగర్ పట్టణానికి ఔటర్ రింగ్ రోడ్ మణిహారంలా ఉంటుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన హుజూర్ నగర్ మున్సిపాలిటీలో 6.0 కోట్ల రూపాయలతో నిర్మాణం పూర్తి చేసుకున్న ఔటర్ రింగ్ రోడ్డు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ2013 లో 22 కోట్ల రూపాయలతో పట్టణనికి ఒక వైపు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించామని, తిరిగి ఇప్పుడు 6 కోట్ల రూపాయలతో రెండు కిలోమీటర్లను పూర్తి చేసి హుజుర్నగర్ పట్టణానికి చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో పట్టణంలోకి వాహనాలు రాకుండా బయట నుండే వెళ్లడంతో పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్య లేకుండా ఉంటుందని, ఔటర్ రింగ్ రోడ్డుపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు ఏర్పాటు చేయాలని సూచించారు.తదుపరి 7.5 కోట్లతో నిర్మాణం జరుగుతున్న జూనియర్ కాలేజీ, 4.5 కోట్లతో నిర్మాణం జరిగితున్న డిగ్రీ కాలేజీ, 8.0 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న డివిజనల్ కార్యాలయం, ఆర్ %ం% బి గెస్ట్ హౌస్ నిర్మాణం పనులను మంత్రి పర్యవేక్షించి పనుల నాణ్యత పాటిస్తూ, మే నెల చివరి నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకు తీసుకొని రావాలని ఆదేశించారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రములోనే మొదటి సారిగా ఆర్ %ం% బి గెస్ట్ హౌజ్ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ లను నిర్మించి పబ్లిక్ లీజ్ పద్ధతి ద్వారా అద్దెకు ఇవ్వాలని తద్వారా లభించే అద్దె ఆదాయాన్ని కార్యాలయ భవనం లో మెరుగైన సౌకర్యలతో మౌలిక వసతుల అభివృద్ధి చేసుకోవచ్చు అని తెలిపారు.ఇరిగేషన్ డివిజన్ కార్యాలయ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు.ఈకార్యక్రమాలలో ఆర్ %ం% బి ఈఈ సీతారామయ్య, డి ఈ రమేష్, టి జి ఈ డబ్ల్యూ ఐ డి సి డి ఈ రమేష్, ఇరిగేషన్ ఈ ఈ రామ కిషోర్,డి ఈ సత్యనారాయణ, అధికారులు, సిబ్బంది నాయకులు తన్నీరు మల్లికార్జున రావు దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అట్లూరి హరిబాబు చిట్యాల అమర్నాథ్ రెడ్డి అజీజ్ పాషా మంజు నాయక్ ఆదరణ శ్రీనివాస్ రెడ్డి బెల్లంకొండ శ్రీనివాస్ జోగేశ్వం రావు నవీన్ నాయక్ వంటి పులి శ్రీనివాస్ కంకణాల పుల్లయ్య వెల్లి దండ వీరారెడ్డి రాజా నాయక్ సైదులు నాయక్ మహేష్ గంజి శివ కోడి ఉపేందర్ తదితరులు హాజరైనారు.

## రాజ్యాంగ స్ఫూర్తితోనే అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు




**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్‌:** భారతదేశంలో ఎలాంటి వివక్షతకు తావులేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమే అని దళిత సంఘాల నాయకులు, బర్రె జహంగీర్ భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద నుండి బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభిన్న సంస్కృతులు, జాతులు, భాషలు, ప్రాంతాలు కలిగిన భారతదేశానికి అత్యున్నత లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని అందించి అనేక అసమానతలు రూపు మాపడానికి కృషి చేసిన గొప్ప దార్శనికుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.అతి పెద్ద ప్రజాస్వామ్య సార్వ సత్తాక లౌకిక ప్రజాస్వామ్య దేశమైనా భారతదేశంలో మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.అందరిని సమానంగా చూడాలి, సమాన అవకాశాలపై న,ఎవరికయినా ప్రశ్నించే హక్కు ఉంటుందని, ఎవరైనా రాజకీయాల్లోకి వచ్చి అధికారం పొందవచ్చన్నారు. కానీ నేడు కొన్ని పాలకవర్గాలు బాబా సాహెబ్ అంబేద్కర్ నామస్మరణ లేకుండా ఆయన రాజ్యాంగాన్ని రూపుమాపడం కోసం ఆయన కన్న కలలను నిర్వీరారం చేయుటకు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండే ప్రభుత్వ పబ్లిక్ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ కార్పొరేట్లకు ఈ దేశాన్ని ధారా దత్తం చేయడం కోసం ప్రయత్నిస్తున్నారు కావున అంబేద్కర్ ఆలోచన విధానాలు ముందుకు తీసుకుపోయే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భారత రాజ్యాంగ పీఠికను ప్రమాణం చేస్తూ విజ్ఞానాన్ని పేద ప్రజలలో పెంపొందించుతూ భారత ప్రజాస్వామ్య రాజ్యాంగ ఫలాలు ప్రతి భారతీయుడికి అందిన నాడే డాక్టర్ అంబేద్కర్ కు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఎనబోయిన ఆంజనేయులు, వెంట నరసింహా, కొలుపుల అమరేందర్, దళిత ఐక్యవేదిక నాయకులు బట్టు రామచంద్రయ్య, బండారు రవివర్ధన్ మాదిగ ,నాగారం అంజయ్య, బర్రె సుదర్శన్, కర్తల శ్రీనివాస్, ఈరపాక నరసింహా, పడిగెల ప్రదీప్, ఎండి లయక్ అహ్మద్, వెంకట్ నర్సింగ్, ఇటుకల దేవేందర్ మాదిగ, కానుకుంట్ల కోటి రమేష్, నాగారం శంకర్, బర్రె ప్రమీల, గ్యాస్ చిన్న, సిరుపంగ సుభాష్, తదితరులు పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించి రాజ్యాంగ పీఠికను చదివి ప్రమాణం చేయడం జరిగింది.

## స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో ఘనంగా స్వామివారి రథోత్సవం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్‌:** స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం అయినా శ్రావణ నక్షత్రం సందర్భంగా బుధవారం సాయంత్రం స్వామివారికి రథోత్సవ సేవ ఆదిమధ్యాంత రహితుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ముడవీధుల్లో రథంపై శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళ తాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి రథోత్సవ సేవను అర్చక స్వాములు నిర్వహించారు అనంతరం స్వామివారి నిత్య కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు బుధవారం కూడా పలువురు ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## సమస్యాత్మక ప్రాంతాలపై పోలీసు నిఘా తప్పనిసరి

**డీఎస్పీ ప్రసన్నకుమార్**



**నూతనకల్, మేజర్ న్యూస్‌:** ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ కోరారు. బుధవారం మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన మిర్యాల, చిల్పకుంట్ల గ్రామాలతో పాటు నూతనకల్,తాళ్లసింగారం గ్రామాలలోని పోలింగ్ బూతులను పరిశీలించి గ్రామాలలోని పరిస్థితులను పర్యవేక్షించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి పాటించాలని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి పట్ల,పౌరుల బాధ్యత పట్ల అవగాహన కల్పించారు. ఎన్నికలవేళ అల్లరి సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యాత్మక ప్రాంతాలపైన పోలీస్ నిఘా తప్పనిసరిగా ఉంటుందని,ప్రజల భద్రత,రక్షణకు పోలీస్ శాఖ అనుక్షణం కృషి చేస్తుందని, ఎలాంటి సమస్యలు ఉన్న ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.వారి వెంట స్థానిక ఎస్సై నాగరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో గురు స్వామి చిలువేరు బాల శ్రీరాములు, చిలువేరు బాల నరసింహ ఆధ్వర్యంలో బుధవారం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి షష్టి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామిని సుందరంగా అలంకరించి స్వామికి మేలుకొలుపు క్షీరాభిషేకం,కలిశాభిషేకం, ప్రత్యేక పాలాభిషేక కార్యక్రమాలను నిర్వహించారు .అనంతరం స్వామి వారిని పల్లకిలో భజనలతో అయ్యప్ప స్వాములు అంతా కలిసి ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్య్ర క మంలో గురు స్వాములు బొడిగ బాబు , తండ వెంకటేశం ,గంగాపురం వెంకటేశం ,ఎన్నం శివకుమార్ , వెంకటేశం ,కొట్టం కరుణాకర్ రెడ్డి, శెట్టి శ్రీనివాస్ ,దోర్నాల గణేష్ ,జయపాల్ ,బద్దం జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**త్రిపురారం, మేజర్ న్యూస్:** త్రిపురారం మండలం లోని కంపసాగర్ మోడల్ స్కూల్ లో నేడు రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాస రచన మరియు క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి గుంటొజు నవీన్ కుమార్, ఉపాధ్యాయులు రామ నాయక్,జికే శ్రీవాణి, శ్రీకాంత్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని గౌస్ కొండ గ్రామానికి చెందిన వంగూరి బక్కమ్మ మరణించడంతో బుధవారము వారి కుటుంబ సభ్యులకు మాజీ సర్పంచ్ పకీరు లావణ్య దేవేందర్ రెడ్డి రూ. 5000 ,వాకిటి జంగారెడ్డి రూ.5000 ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వాకిటి బాల్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ నాంపల్లి రవీందర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ నోముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మునుకుట్ల శ్రీనివాస్ గౌడ్ ,వంగూరి స్వామి ,దోసపాటి కృష్ణ అంజయ్య,బాలరాజు,దుబ్బాకఐలయ్య ,కందుకూరి సైదులు,కిషన్ పాల్గొన్నారు..

# వ్యవసాయ కార్మికులకు సమగ్ర శాసన చట్టం చేయాలి

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** సంపదను సృష్టిస్తూ దేశానికి అన్నం పెట్టే వ్యవసాయ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర శాసన చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోషణ బోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ శాఖ మహాసభకు హాజరై ఆయన మాట్లాడుతూ రెక్కల కష్టం చేసి సంపదను సృష్టిస్తున్న వ్యవసాయ కార్మికుల జీవనం దుర్భరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలముందు కాంగ్రెస్ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12000 ఇస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చి 23 నెలలు అవుతున్న ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయలేదని ఆరోపించారు.వ్యవసాయ కార్మికులకు ఉచితంగా విద్య, వైద్యం అందించాలన్నారు.వ్యవసాయ కార్మికులు సంపాదించే సంపాదనలో 90 శాతం విద్య,వైద్యానికి ఖర్చు చేస్తున్నారని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు నెలకు 7500 పింఛన్ మంజూరు చేయాలన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోజురోజుకు చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ లకు పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సిబ్బంది వేతనాలు పెంచా లన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు



వేతనాలు పెంచాలన్నారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం గ్రామనూతన కమిటీని ఎన్నుకున్నారు.గ్రామ అధ్యక్షురాలుగా బంగారమ్మ,కార్యదర్శిగా నూకల అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభకు వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు తంగెళ్ల గోపరాజు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగేళ్ల వెంకటచంద్ర,నూకల లక్ష్మీ నరసమ్మ, కృష్ణారావు, జింకల రాకేష్, నూకల ఆంజనేయులు, బానోతు చందా, బానోతు సైదమ్మ,బంగారు రామ నర్సమ్మ, ఆవుల మల్లేశ్వరి, నబి రాములమ్మ, నంబి తిరుపతమ్మ, నూకల వెంకటమ్మ,, జింకల భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎంపీ




**వలిగొండ, మేజర్ న్యూస్:**శంషాబాద్ లోని ఐరా కన్వెన్షన్ హాల్ లో మంగళ వారం మాజీ జడ్పీటీసీ వాకిటి పద్మ అనంత రెడ్డి మనవరాలు తార జన్మదిన వేడుకలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరైచిన్నారిని ఆశీర్వ దించారు. అదేవిధంగా ఈ జన్మదిన వేడుకలకు అతిథులుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, పోతనక్ ప్రమోద్ కుమార్ టిపిసిసి జనరల్ సెక్రెటరీ,కసుబా శ్రీనివాస్ పంతులు, గోలి పింగల్ రెడ్డి, సోలిపురం శ్రీకాంత్ రెడ్డి, తుర్కపల్లి మాజీ సర్పంచ్ తుమ్మల యుగేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్,బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అరూరు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర నరసింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలలో సిపిఐ అభ్యర్థులను గెలిపించాలి

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** సర్పంచ్ ఎన్నికలలో నిత్యం ప్రజల కోసం పోరాటాలు ఉద్యమాలు నిర్వహించే సిపిఐ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ సమావేశం బోడ సుదర్శన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నుండి కాంగ్రెస్ తో ఈ రాష్ట్రంలో అవగాహనతో ఉన్న నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికలలో కూడా కలిసి పని చేయడానికి సిపిఐ సిద్ధంగా ఉందని, సిపిఐ పార్టీకి బలం ఉన్నచోట సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా పోటీ చేసే స్థానాలకు సీట్ల సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని, కాంగ్రెస్ తో పాటు సిపిఎం ఇతర వామపక్ష పార్టీలతో కలిసి సర్పంచ్ ఎన్నికల్లో కలిసి పోటీ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని, వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చర్చలకు ఆహ్వానించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, ఎండి ఇమ్రాన్, చెక్క వెంకటేష్, బచ్చనగోని గాలయ్య,



ఉప్పల ముత్యాలు, చిగుర్ల లింగం, పల్లె శేఖర్ రెడ్డి, పెరబోయిన మహేందర్, ఏశాల అశోక్, కల్లేపల్లి మహేందర్, గాదేగాని మాణిక్యం, మారుపాక వెంకటేష్, సలిగంజి వీరస్వామి, అన్నేమైన వెంకటేష్, గోడల్ల భూషణ్, సిలివేరు దుర్గయ్య, దాసరి లక్ష్మయ్య, ఉప్పల శాంతి కుమార్, బబ్బురి శ్రీధర్, గుర్రం రాజమణి, భరతమ్మ, జక్క దయాకర్ రెడ్డి, జెల్ది రాములు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ పత్రాన్ని జాగ్రత్తగా నింపాలి:ఎంపిడిఓ గంగుల యుగంధర్ రెడ్డి



**మునుగోడు,మేజర్ న్యూస్:**సర్పంచ్ బరిలో ఉండే అభ్యర్థులు నామినేషన్ పత్రాన్ని జాగ్రత్తగా నింపాలని ఎంపిడిఓ గంగుల యుగంధర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా నామినేషన్ వేసే ముందు చూసుకోవాల్సినవి కొన్ని ముఖ్యమైన సలహాలు, సూచనలు విడుదల చేశారు. పోటీ చేసే అభ్యర్థి వయస్సు 21 సంవత్సరాలు నిండాలన్నారు.సంబధిత ఓటరు లిస్టులో ఓటరుగా నమోదై ఉండాలన్నారు.ఎస్సీ/ఎస్టీ/బీసీ వారైతే కులం సర్టిఫి.కెట్ జత పరచాలన్నారు. డిపాజిట్ సొమ్ము కట్టాలనీ తెలిపారు.నేర చరిత్ర,చర, స్తిర ఆస్తులు,విద్యార్హతలతో కూడిన అఫిడవిటీ ఇద్దరుసాక్ష్యాలతోసంతకం పెట్టించి ఇవ్వాలన్నారు.ఏదైతే స్థానం నుంచి పోటి చేస్తున్నారో ఆ స్థానం నుంచి ఓటరు మాత్రమే ప్రతిపాదకుడుగా ఉండాలన్నారు.ఇంకా పలు సూచనలు చేశారు.

## బాల్య వివాహాలపై కేజీబీవి విద్యార్థులకు అవగాహన సదస్సు

**మునుగోడు,మేజర్ న్యూస్:**




బాల్య వివాహ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీ కళాశాల మరియు పాఠశాలలో ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ సోషల్ వర్కర్ ధనమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్య వివాహాల పైన అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని 18 సంవత్సరాల లోపు అమ్మాయికి,21 సంవత్సరం లోపు అబ్బాయికి వివాహం చేసినట్లయితే చట్టం ప్రకారం నేరం అవుతుందనీ తెలిపారు.అలాగే రెండు సంవత్సరాలు జైలు శిక్ష,లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందన్నారు.అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి క్యాండీ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పుష్పలత,ధనమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## లిటిల్ చాంపియన్స్ స్కూల్ లో తైక్వాండో సర్టిఫికెట్లు అందజేత...

**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:**



గుర్రంపోడ్ మండలం కేంద్రంలోనిలిటిల్ చాంపియన్స్ స్కూల్ విద్యార్థులకు జిల్లా స్థాయి తైక్వాండో చాంపియన్షిప్ పోటీల్లో గెలుపొంది వివిధ పథకాలు సాధించిన విద్యార్థులకు బుధవారం పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థి దశలో పిల్లలకు వ్యాయామం చాలా అవసరమని, ఆటలు శరీర దృఢత్వానికి , మానసిక ఉల్లాసనికి ఎంతగానో దోహదపడుతాయాని అన్నారు. విద్యార్థులను ఈ దిశగా తర్ఫీదు చేస్తున్న కోచ్ నాగిళ్ల రమేష్ ను కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రొండి వెంకన్న, ఇంచార్జి ఉపాధ్యాయులు కడారి స్వామి, పిఈటీ బుషిపాక నరేష్ మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను శుభాకాంక్షలు



**వలిగొండ, మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రానికి చెందిన అంగన్ వాడి టీచర్ పబ్బు నాగమణి కీర్తిశేషులు శ్రీనివాస్ కుమారుని వివాహం టేకులసోమవారం గ్రామంలోని ఎంఎంఎస్ గార్డెన్ లో జరిగింది ఈ వివాహ వేడుకలకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంభం విద్యా సాగర్ రెడ్డి బత్తిని లింగయ్య పబ్బు సురేందర్ బత్తిని వరుణ్ కుందారపు శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నారైలను కదిలించిన సూర్య కథనాలు...!

## నిరుపేద వైద్య విద్యార్థికి ఆర్థిక సాయం..



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన ఈదగిరి ఇటీవల ప్రభుత్వం వెలువడించిన నీట్ ఫలితాల్లో ఆసిఫాబాద్ ప్రభుత్వ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించారు.నిరుపేద కుటుంబానికి చెందిన ఆ విద్యార్థి తండ్రి నరసింహ ఇటీవలే కాలం చేయగా తల్లి నర్సమ్మ మర్రిగూడ గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్మికురాలుగా పనిచేస్తుంది. తల్లి పనిచేస్తేనే ఇల్లు గడుస్తుంది. సరస్వతి కటాక్షం ఉన్న ఆ విద్యార్థికి పేదరికం ఆర్థిక ఇబ్బందులు పెను భారంగా మారాయి. "మట్టిలో మెరిసిన ఆణిముత్యం", "కష్టాల్లో వైద్య విద్యార్థి" సూర్య దినపత్రిక వరుస కథనాలు ప్రచురించింది. సూర్య జర్నలిస్ట్ ఈ విషయాన్ని ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్, సామాజిక ఉద్యమ కారులు డాక్టర్ మంచాల లింగస్వామి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి ప్రముఖ ఎన్నారైలు రాయదాస్ మంతెన, కడారి రాజశేఖర్ లకు విద్యార్థి గిరి కష్టాలను వివరించగా వాళ్ళు చలించిపోయారు. విద్యార్థికి ఆర్థికంగా అండగా ఉంటామని ముందుకు వచ్చి రూ. 50 వేలు రూపాయలు డా.మంచాల లింగస్వామి, సూర్య జర్నలిస్టు ప్రకాశ్ ద్వారా ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా సూర్య జర్నలిస్టు రాయదాస్ మంతెన, కడారి రాజశేఖర్ లను ఫోన్లో సంప్రదించగా "తాము కూడా ఒకప్పుడు పేదరిక కష్టాలు అనుభవించే ఈ స్థాయికి వచ్చామని నేడు సాఫ్ట్వేర్ ఉద్యోగాలు చేస్తూ అమెరికాలో స్థిరపడ్డామని, డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ నినాదం వల్ల స్ఫూర్తి పొంది సమాజానికి ఏదైనా చేయాలనే సంకల్పంతో పని చేస్తున్నామని విద్యార్థి గిరికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు. అనంతరం విద్యార్థి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, సామాజిక కార్యకర్తలు ఎన్నారైలు రాయదాస్ మంతెన, కడారి రాజశేఖర్, ఓయు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మంచాల లింగస్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**మునుగోడు,మేజర్ న్యూస్ :** విభిన్న సంస్కృతులు జాతులు, భాషలు, ప్రాంతాలు కలిగిన భారతదేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించి అనేక అసమానతలు రూపు మాపడానికి కృషి చేసిన గొప్ప దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్ అన్నారు.బుధ వారం మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఎలాంటి వివక్షతకు తావులేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయి అంటే అది రాజ్యాంగం గొప్పతనమే అని చెప్పొచ్చన్నారు..రాజ్యాంగ ఫలాలు ప్రతి భారతీయుడికి అందిననాడే డాక్టర్ అంబేద్కర్ కు నిజమయిన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమములో పెరుమాళ్ల ప్రమోద్ కుమార్,గోలి రామదాసు, రెడ్డిమల్ల యాదగిరి, పెరుమాల్ల ప్రతాప్, బొల్లు సైదులు, నీరుడు సైదులు,బసనగర ముత్యాలు,గంగుల కృష్ణయ్య,గోలి శ్రీనివాస్,ముచ్చపోతుల శ్రావణ్, దుర్గాప్రసాద్,బసనగర రాము,అద్దంకి అంజయ్య, ముచ్చపోతుల పవన్ పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



కోదాడ, మేజర్ న్యూస్ఃభారత రాజ్యాంగాన్ని ఆమోదించిన చారిత్రక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కోదాడలో బహుజన సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు స్థానిక డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ పాత్రను కొనియాడుతూ, పౌరులందరూ రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుండెపంగు రమేష్, గంధం పాండు, కాంపాటి పుల్లయ్య, షేక్ బాబా, గంధం రంగయ్య, ముస్తఫా, పిడమర్తి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

**పీఎం శ్రీ బాలుర ఉన్నత పాఠశాలలో ..**

పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, కోదాడలో బుధవారం నవంబర్ 26 న భారత రాజ్యాంగ దినోత్సవం, సంవిధాన్ దివస్, జాతీయ న్యాయ దినోత్సవం, సందర్భంగా భారతరత్న, భారత రాజ్యాంగ రూపకర్త పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలంకరణ చేసి నివాళులర్పించినారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.మార్కండేయపాల్గొని మాట్లాడినారు.కార్యక్రమంలో పాఠశాల సాంఘిక శాస్త్రశాఖ ఉపాధ్యాయులు కరుణ, రవికుమార్ ,బడుగుల సైదులు,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**కేఆర్ఆర్ జూనియర్ కళాశాలలో..**

కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్ లో ఉన్న కేఆర్ జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం అధికారి వేముల వెంకటేశ్వర్లు ప్రిన్సిపాల్ రమేష్,అధ్యాపకులు పాల్గొన్నారు.

## అధికారులకు అవగాహన సదస్సు



**మునుగోడు, మేజర్ న్యూస్:**రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో స్టేజ్- ఆర్వోలు, ఏఆర్వో లు, సంబంధిత శాఖ అధికారులతో మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి నామినేషన్ ప్రక్రియకు సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పీఎస్‌లతో కలిసి ఎన్నికల సమయంలో అమలులో ఉండే ఎన్నికల నియమావళి, రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను వివరించారు.నామినేషన్ దాఖలు, పరిశీలన, ఉపసంహరణ, పోలింగ్ ఏర్పాట్లు, రికార్డ్ నిర్వహణ, పారదర్శక విధానాలు, మోడల్ కోడ్ అమలు, అధికారుల బాధ్యతలు, ప్రజాప్రతినిధుల అనుసరణ విషయంలో స్పష్టమైన సూచనలు ఇచ్చారు.ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సాగేందుకు ప్రతీ అధికారి తమ బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ఉపకార నిర్వాహక ఇంజనీరు నాగేశ్వరావు కార్యాలయ సూపరింటెండెంట్ మేకల విజయ భాస్కర్,వివిధ శాఖల అధికారులు,మండల పంచాయతీ కార్యదర్శులు,ు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు



**హాలియా, మేజర్ న్యూస్ః** ద్వరేషి పురం శివ సాయి ఫంక్షన్ హాల్ లో అనుముల మండలం, చింతగూడెం గ్రామంలో కూరాకుల సైదులు కుమారుడు మణికంఠ -సంధ్య వివాహ మహోత్సవ వేడుకకు హాజరై నూతన వధూ-వరులను ఆశీర్వదించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు కదిరే కొండల్, కూరాకుల రాజు, పిల్లి రామకృష్ణ, కూరాకుల కృష్ణయ్య, పిల్లి రమేష్, నామ రామలింగం, వడ్డెగోని వెంకన్న, కూరాకుల సీతారాములు, సోమయ్య, రవి,తదితరలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో బుధవారం వేకువ జామున సుప్రభాతం చేపట్టిన పూజారు లు గర్భాలయంలోని మూలవర్లను మేల్కొల్పి నిత్యారాధనలకు శ్రీకారం చుట్టారు. బిందె తీర్థం బాలభోగం నివేదించారు. కవచమూర్తులకు సువర్ణ పుష్పాలతో అర్చన జరిపారు. వేదమంత్ర పటనాలతో అష్టోత్తరం, స్వర్ణ పుష్పారాధన పర్వాలు కొనసాగించారు. అష్టభుజ మండపంలో శ్రీ సుదర్శన నరసింహ హెూమం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం ఆలయ ఆచారంగా చేపట్టారు. గజవాహనంపై కళ్యాణమూర్తులను సాయంత్రం అలంకార జోడు సేవల ఊరేగింపు తతంగాలను నిర్వహించారు. దర్బార్ సేవోత్సవం చేపట్టారు. రాత్రి స్వయంభులకు ఆరాధన సహస్రనామార్చన జరిపారు.

## గ్రామాలలో ఎన్నికల కోడ్ అమలు
## మాల్ సాగర్ హైవే పై బోర్డుల తొలగింపు



**చింతపల్లి మేజర్ న్యూస్ :** చింతపల్లి మండలంలోని గ్రామాలలో ఎన్నికల కోడ్ సందర్భంగా పై అధికారుల ఆదేశానుసారం వ్యాపార సముదాయాల ముందు ఉన్న బోర్డులను తొలగిస్తున్నట్లు గ్రామపంచాయతీ సిబ్బంది తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం నిబంధనలను పాటించాలని ఆయా గ్రామాల సెక్రటరీ తెలిపారు.

# సూర్య కథనానికి అపూర్వ స్పందన

**మునుగోడు, మేజర్ న్యూస్:**మండలంలోని సింగారం గ్రామంలో మిషన్ భగీరథ నీటి గుంట ప్రమాదాన్ని తలపిస్తున్నదని గ్రామస్తులు ఆరోపించారు. ఈ గుంట నుండి ప్రతి రోజు నీరు గ్రామం నడి బొడ్డున వరకు వెళ్లడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తుందని గ్రామ ప్రజలు తీవ్రంగా విమర్శించారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ కావడంతో ఇటీవల గంటను తవ్వారనీ, నీరు సరఫరా అవుతుండడంతో పైప్ లైన్ గుంట నుండి గ్రామం నడి ఊర్లోకి వస్తున్నాయని వాపోయారు. దీనిపై వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు అనే కథనం బుధవారం సూర్య దినపత్రికలో ప్రచురితం అయింది. వెంటనే స్పందించిన మండల, గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి గ్రామ పంచాయతీ సిబ్బందిచే పైప్ లైన్ లీకేజీకి మరమ్మతులు చేయించి అట్టి గుంటని పూడ్చివేయించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ మండల, గ్రామ పంచాయితీ అధికారులకు, మునుగోడు సూర్య ప్రతినిధికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





## నిరుపేద పిల్లలకు సైకిళ్లు, నీటి బాటిళ్లు పంపిణీ



**గుర్రంపోడ్ మేజర్ న్యూస్:**సంఘ మిత్ర సొసైటీ ఫౌండర్ సరిగొమ్ముల హరి ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ గుర్రంపోడ్ మండలం పిట్టలగూడెం గ్రామానికి చెందిన పోలే క్రాంతి కుమార్ ల ఆధ్వర్యంలో నిరుపేద పిల్లలకు సైకిళ్లు, నీటి బాటిళ్లు పంపిణి. బూజునూరు గ్రామంలో మొదటిసారిగా భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. గ్రామస్తులను కలిపి సామాజిక మార్పును తీసుకురావడానికి ఒక వనరు కేంద్రంగా, గ్రంథాలయంగా రూపుదిద్దుకుంటున్న తన కొత్త ఇల్లు 'రాజగృహం' లో సరిగొమ్ముల హరిప్రసాద్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ టీచర్ గరిగ చంద్రయ్య మాట్లాడుతూ హరిప్రసాద్ సమాజ శ్రేయస్సు కోసం అతను చేపట్టే ప్రతి కార్యక్రమానికి మనమందరం తోడ్పడాలన్నారు. సరిగొమ్ముల మనోహర్ హరిప్రసాద్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. "అమెరికాలో సుఖంగా జీవితాన్ని గడపగలిగినా, ఆ జీవితాన్ని వదిలి, గ్రామం, గ్రామస్తుల అభివృద్ధి కోసం, సామాజిక, ఆర్థిక రూపాంతరం కోసం తిరిగి వచ్చారు" అని అభినందించారు. ఈ కార్యక్రమంలో సరిగొమ్ముల శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ సరిగొమ్ముల నాగరాజు, మురళి, లక్ష్మణ్, ఇల్లందులో సదానందం, సోమిడి చేరాలు, పాస్టర్ బాలరాజు, గ్రామ హమాలీ కార్మికులు, గ్రామస్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సికింద్రాబాద్ డివిజన్ బ్లీయాస్ అధ్యక్షులుగా బుచ్చిరెడ్డి

**చింతపల్లి, మేజర్ న్యూస్:** సికింద్రాబాద్ డివిజన్ బ్లీయాస్ అధ్యక్షులుగా దేవరకొండ బ్రాంచ్ ఎల్ఐసి ఏజెంట్ చింతపల్లి మండలంలోని వెంకటంపేట గ్రామానికి చెందిన కాయితీ .బుచ్చిరెడ్డి ఎన్నికయ్యారు. బుధవారం రోజు హైదరాబాద్ ఘట్కేసర్ లో నిర్వహించిన సౌత్ సెంట్రల్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన్ను బిఎంఎస్ అనుబంధ సంస్థ బ్లియాస్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవరకొండ బ్రాంచ్ నుండి ఆల్ ఇండియా ఈసీ మెంబర్ గా గున్న. రామిరెడ్డి, సికింద్రాబాద్ డివిజన్ జాయింట్ సెక్రటరీగా ఎరుపుల .శ్రీశైలం యాదవ్, ఈసి మెంబెర్ గా చిత్తనూర్. రంగయ్య, సికింద్రాబాద్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ గా సభావత్. నిరంజన్ చౌహన్, ఈసీ మెంబర్ గా ఎ. వెంకటరెడ్డి ఎన్నికయ్యారు వీరికి పలువురు దేవరకొండ, మాల్ . ఎస్ ఓ. ఎల్ఐసి బ్రాంచ్ బ్లీయస్ నాయకులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ యం.పి.టి.సి

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :**స్దానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన నార్కెట్‌పల్లి మండలం గోపాలయిపల్లి గ్రామానికి చెందిన మాజీ యం.పి.టి.సి మచ్చ ముత్యాలు వారి అనుచరులతో కలిసి గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ఆధ్వర్యంలో బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ చేరారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి మండలం గోపాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్రీడారంగంలో విద్యార్థులు ముందంజలో ఉండాలి



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** విద్యతోపాటు, క్రీడారంగంలో కూడా విద్యార్థులు ముందంజలో ఉండాలని స్థానిక గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి విజిత పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలికల పాఠశాలలో క్రీడల సదస్సు 2025-26 వార్షికంలో భాగంగా విద్యార్థులకు ఈ బుధవారం ప్రారంభమై నేటితో ముగిశాయి. క్రీడా సదస్సులో భాగంగా ముగింపు క్రీడలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. విద్యతోపాటు, క్రీడారంగంలో కూడా విద్యార్థులు ముందంజలో ఉండాలని ఆమె అన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో ఖోఖో, వాలీబాల్, లాంగ్ జంప్, షాట్ పుట్ పలు ఆటలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ఆమె చేతుల మీదుగా ప్రధానోత్సవం చేశారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై క్విజ్ పోటీలు నిర్వహణ

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**పట్టణ పరిధి తంగడపల్లి జడ్పి ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు అంతటి వెంకటేశం, ప్రతిమ లు కలిసి పాఠశాల ఆవరణంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి వెంకటేశ్వరరావు, కే సరళ జే నీరజ ఏ లింగయ్య, కే మహేశ్వరి, డి యాదగిరి పద్మావతి, కిరణ్, యశోద,శారద పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**మునుగోడు,మేజర్‌న్యూస్:** ఘట్టుప్పల్ మండలం వెలమకన్నె గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గంగనబోయిన సత్తయ్య ఇటీవల మరణించారు. బుధవారం గ్రామానికి చెందిన ఇసుక డంక్ యజమానులు గంగనబోయిన సత్తయ్య దశ దిన కర్మకు హాజరై చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించికుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు శ్రీ లక్ష్మి నరసింహ డంగ్, జయం డంగ్, శ్రీ విగ్నేశ్వర డంగ్, శ్రీ మల్లికార్జున డంగ్, నర్సింహ డంగ్, జై కురుమ డంగు యజమానులు ఆర్థిక సహాయం అందజేశారు.

## నేటి నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ కోసం మండల వ్యాప్తంగా 7 క్లస్టర్లు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో బి సందీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 1వ క్లస్టర్ డినాగారంలో ఎనగంటి తండా పీపుల్ పహాడ్ అల్లాపురం డినాగారం గ్రామాలు,2వ క్లస్టర్ కొయ్యలగూడెం లో కొయ్యలగూడెం, ఎల్లం బావి ఎల్లగిరి ధర్మోజి గూడెం గ్రామాలు .3వ క్లస్టర్ దండు మల్కాపురంలో మల్కాపురం తూప్రాన్ పేట, ఖైతాపురం గ్రామాలు. 4వ క్లస్టర్ పంతంగిలో పంతంగి, ఆరెగూడెం,గుండ్ల బావి,కాట్రేవు. 5వ క్లస్టర్ నేలపట్లలో జై కేసారం, కుంట్ల గూడెం, నేలపట్ల. 6వ క్లస్టర్ చిన్న కొండూరు లో చిన్న కొండూరు పెద్ద కొండూరు,మసీదుగూడెం,మందోళ్ళగూడెం గూడెం. 7వ క్లస్టర్ అంకిరెడ్డిగూడెంలో ఎస్ లింగోటం,అస్సోనిగూడెం, చింతలగూడెం,దామెర గ్రామాల్లో నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నామినేషన్ స్వీకరణ పత్రం నింపటంలో తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

## సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోఅరూర్ సర్పంచ్‌గాఅవకాశం ఇచ్చి గెలిపిస్తే అరూర్ గ్రామాన్ని అన్ని రంగాల లో అభివృద్ధి చేసి చూపిస్తానని తనకు మద్ద తిచ్చి ఆశీర్వదించాలని అరూర్ గ్రామానికి చెందిన పోలేపాక సునీల్ డిగ్రీ బిఎస్సి ఉస్మానియా యూనివర్సిటీ గ్రామస్తులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికంలో పుట్టి పెరిగిన నాకు పేదల కష్టాలు తెలుసు కాబట్టి పేదల కష్టాలు తీర్చడానికి ముందుకు వస్తున్నాను అని గ్రామంలో అన్ని రకాల అభివృద్ధి పనులకు తొడపడ్తనని గతంలో మా నాన్న పోలేపాక చెమయ్య కూడా గ్రామ సర్పంచ్ గా చేసిన అనుభవం ఉంది కాబట్టి ఊర్లో మంచి చెడులు తెలిసిన వ్యక్తిగా గుర్తించి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా యువత అయిన తనకుఅవ కాశం ఇవ్వాలని గ్రామ ప్రజలను మనస్ఫూర్తిగా వేడుకుకుంటున్నానాని అన్నారు.

## కొనుగోలు చేసిన మొత్తం ధాన్యం119982 క్వింటాలు



**తుంగతుర్తి మేజర్ న్యూస్:**తుంగతుర్తి మండలం లో మొత్తము మార్కెటింగ్ సెంటర్లు 23 నుండి నేడు అనగా బుధ వారం వరకు కొనుగోలు చేసిన మొత్తం ధాన్యం119982 క్వింటాలు అని ఏట ఎం అశోక్ కుమార్ తెలిపినారు. మొత్తము రైతులు 1635, దొడ్డు ఒడ్లు 60 573, సన్నాలు 37537 క్వింటాలు కొనుగోలు చేయడం జరిగింది మొత్తము కింటాలు 119982 క్వింటాలు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపినారు. ఇదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న చివరి గింజ వరకు ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపినారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన..



**నూతనకల్, మేజర్ న్యూస్:** నూతనకల్ క్లస్టర్ పరిధిలోని ఎఫ్ పి సి, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బుషిగంపల జానయ్య బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలోని రైతులతో మాట్లాడారు. ఇప్పటివరకు ప్రతి సెంటర్ నుండి 15 నుంచి 25 లారీల నాణ్యమైన సన్నరకం, దొడ్డు రకం లారీ లోడ్ లను వారికి కేటాయించిన ధాన్యం మిల్లులకు పంపించడం జరిగిందని,ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు వెంట వెంటనే వారి బ్యాంకు ఖాతాల యందు నగదు జమ కావడం తోపాటు, సన్న రకం దాన్యం రైతులకు బోనస్ కూడా వెంటనే పడడంతో పలువురు రైతులు సంతోషం వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. అందరూ రైతులు కూడా నాణ్యమైన,తూర్పార పట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని,17% తేమశాతం ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కందుకూరి భాగ్యలక్ష్మి, గోపగాని సరిత ,బాణాల దేవేంద్ర,మరికంటి సునీత,బూడిద శైలజ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలకు నూనె బహుకరించిన రాంబాబు




**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్ :** నార్కట్ పల్లి లో నెలకొన్నటువంటి శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి పార్వతీ రామలింగేశ్వర స్వామి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతి దేవాలయంలో బుధవారం నాడు 15 కేజీల నువ్వుల నూనె బహుకరించారు నార్కట్ పల్లి వాసులు బండారు రాంబాబు ధర్మపత్ని రాజ్యలక్ష్మి దంపతులు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, అయ్యప్ప దేవాలయ చైర్మన్ బెల్లీ వెంకన్న ఆధ్వర్యంలోవారిని ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. నార్కట్ పల్లి మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పుల్లెంల వెంకట్ గౌడ్, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.